# బ్యాటరీల చోరీ కేసులో విచారిస్తే..

### వెలుగులోకి 48 తులాల బంగారు నగల చోరీ

### పనిచేస్తున్న ఇంటిలోనే చోరీకి పాల్పడిన భార్యాభర్తలపై కేసు

బంజారాహిల్స్, నవంబర్ 11: పనిచేస్తున్న ఇంటిలోనే చోరీకి పాల్పడిన భార్యాభర్తలపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎమ్మెల్యే కాలనీ బోన్సన్ హిల్స్ నివాసి డాక్టర్ ఎల్.నరేంద్రనాథ్ సోమాజిగూడలో టెస్ట్ ట్యూబీ సెంటర్, క్లినిక్ నిర్వహిస్తున్నారు. అతడి ఇంటిలో నాలుగున్నరేండ్లుగా దిలీప్ గుప్తాతో పాటు అతడి భార్య దుర్గా హౌజ్ కీపింగ్ పనులు చేస్తున్నారు. నమ్మకంగా ఉండటంతో అప్పుడప్పుడూ క్లినిక్‌లో కూడా పనులు చేశారు. ఇటీవల క్లినిక్‌లో 18 బ్యాటరీలు మాయం కావడంతో డాక్టర్ నరేంద్రనాథ్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దిలీప్ గుప్తా వాటిని తస్కరించి అమ్ముకున్నట్లు తేలింది. పోలీసుల విచారణలో తమ యజమాని ఇంట్లో బంగారం సైతం చోరీ చేసినట్లు దిలీప్‌గుప్తా అంగీకరించాడు. ఈ మేరకు డా. నరేంద్రనాథ్ కుటుంబ సభ్యులు తమ ఇంట్లోని కబ్‌బోర్డులో చూసుకోగా.. పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు కనిపించలేదు. బంగారు గాజులు, మంగళసూత్రం గొలుసు, వడ్డాణం, బంగారు గొలుసులు, ఉంగరాలు చోరీ అయినట్లు గుర్తించారు. సుమారు 48 తులాల బంగారు నగలను దిలీప్ గుప్తాతో పాటు అతడి భార్య దుర్గా తస్కరించి ఉంటారని డా.నరేంద్రనాథ్ సోమవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

చిలకానగర్ ప్రధాన రహదారిపై చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దుర్వాసన రావడంతో బాటసారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# హోటా టెన్నిస్ చాంప్ విశాల్

హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నీ (హోటా) సోమవారం ఘనంగా ముగిసింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 300లకు పైగా ప్లేయర్లు పాల్గొన్న టోర్నీ హోరా హోరీగా సాగింది. పురుషుల సింగిల్స్‌లో విశాల్ (అండర్-30), నర్సింహులు (అండర్-40), శ్రీధర్ (అండర్-50), రమేశ్ (అండర్-60+), గజపతి (అండర్-70+) విజేతలుగా నిలిచారు. మరోవైపు డబుల్స్ విభాగాల్లో శ్రీనివాస- రాజ, సాంబశివారెడ్డి- శ్రీధర్, మెహర్- రమేశ్, గజపతి- అంకయ్య టైటిళ్లు దక్కించుకున్నారు. పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ విజయసేన్ రెడ్డి ప్లేయర్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హోటా అధ్యక్షుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT : AT : HYDERABAD
OS No. 2798 of 2021
Between :
M/s ICICI Bank Limited ...Plaintiff
And
Amlipur Arthi ...Defendant
To,
Amlipur Arthi
S/o Kalyan Sudesh Kumar
R/o Flat No. 31045, B Wing, 3 Block, Hyderguda, Attapur Hyderabad
Please take Notice that the above OS No. 2798 of 2021 is stand posted to 22.11.2024 at 10.30 AM for your appearance. You are here by directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence
(By ORDER OF THE COURT)
B. PRAVEEN KUMAR
Advocate
Hyderabad.
26.10.2024

# దేవాలయాల్లో చోరీలు.. ముగ్గురి అరెస్ట్

### రూ.40 వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, బైక్ స్వాధీనం

మన్సూరాబాద్, నవంబర్ 11: దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటకకు చెందిన ఉమేశ్ (23) క్యాటరింగ్ పనులు చేస్తున్నాడు. అదే రాష్ట్రానికి చెందిన కార్తీక్ (20) సెంట్రింగ్ పనులు, నితిన్‌కుమార్ అలియాస్ మిట్టు (20) షాప్ కీపర్‌గా పనిచేస్తున్నారు. ఉమేశ్, కార్తీక్, నితిన్‌కుమార్ స్నేహితులు. జల్సాలకు అలవాటు పడి తమ కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు చేయడం మొదలుపెట్టారు. ఈ ముగ్గురు కలిసి దొంగతనాలు చేసేందుకు బైక్‌పై నగరానికి వచ్చి.. రెండు రోజుల పాటు లాడ్జీల్లో మకాం వేస్తారు. లాడ్జీకి సమీపంలో ఉండే దేవాలయాల వివరాలను గూగుల్‌లో సెర్చ్ చేసి రెక్కీ నిర్వహిస్తారు. ఎంపిక చేసుకున్న దేవాలయం మూసిన అనంతరం అర్ధరాత్రి సమయంలో బైక్‌పై ఆలయం వద్దకు వెళ్లి.. లోనికి చొరబడుతారు. హుండీలను పగులగొట్టి నగదును అపహరిస్తారు. ఈ క్రమంలో హయత్‌నగర్, తొర్రూర్ క్రాస్ రోడ్డులోని షిర్డీ సాయిబాబా ఆలయంలోకి 2024, సెప్టెంబర్ 12న చొరబడి హుండీలోని నగదును తస్కరించారు.

అదేవిధంగా.. మన్సూరాబాద్, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయంలో 2024, అక్టోబర్ 25న హుండీలోని నగదును ఎత్తుకెళ్లారు. సెంట్రల్ బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయం మేనేజర్ బొశెట్టి లింగయ్య ఆ మరుసటి రోజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా.. ఎల్బీనగర్ పోలీసులు సోమవారం ఉదయం సీరిస్ రోడ్డులోని డీవీఎం కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా.. ఉమేశ్, కార్తీక్, నితిన్‌కుమార్ బైక్‌పై అటువైపు వచ్చారు. పోలీసులను చూసిన ముగ్గురు బైక్‌ను వదిలేసి పారిపోయేందుకు ప్రయత్నించారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ఆ ముగ్గురిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. దేవాలయాల్లో చోరీలకు పాల్పడిన విషయం బయటపడింది. నిందితుల నుంచి రూ.40 వేల నగదు, 3 సెల్‌ఫోన్లు, బైకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన ఉమేశ్, కార్తీక్, నితిన్‌కుమార్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు.

### విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన

# టీచర్ సస్పెన్షన్

బండ్లగూడ, నవంబర్11: విద్యాబుద్ధులు చెప్పి.. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తీర్చిదిద్దాల్సిన ఓ ఉపాధ్యాయుడు తమతోటి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ ఉపాధ్యాయుడిని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుశేందర్ రావు సస్పెండ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. బుద్వేల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తున్న వేణుగోపాల్ రావు ఇటీవల ప్రధానోపాధ్యాయురాలితో పాటు అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో అసభ్యంగా ప్రవరిస్తూ.. మానసికంగా వేధిస్తున్నాడు. అతడి తీరుపట్ల ఉపాధ్యాయులంతా సోమవారం పాఠశాలలో నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న మండల విద్యాధికారితో పాటు కాంగ్రెస్ నాయకుడు బోర్ర జ్ఞానేశ్వర్‌రావు అక్కడికి చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా.. ఇప్పటికే వేణుగోపాల్‌రావుపై అనేక ఫిర్యాదులు రావడంతో జిల్లా విద్యాధికారి సుశేందర్‌రావు అతడిపై దర్యాప్తు చేయించారు. దర్యాప్తు నివేదికను రాజేంద్రనగర్ ఎంఈవో శంకర్‌రాథోడ్ 15 రోజుల కిందటే సుశేందర్‌రావుకు అందజేసినట్లు తెలిపారు. సోమవారం వేణుగోపాల్‌రావు చేష్టలతో విసిగిపోయిన ఉపాధ్యాయులందరూ కలిసి నిరసన తెలపడంతో జిల్లా విద్యాధికారి ఆయనను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాజేంద్రనగర్ ఎంఈఓ ఆయనకు సస్పెన్షన్ పత్రాన్ని పాఠశాలలో అందజేసిన విషయం వేణుగోపాలరావుకు తెలిపారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు

### రూ.72.84 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డీసీపీ సునీతా రెడ్డి

బడంగ్‌పేట, నవంబర్ 11: గంజాయి ముఠా గుట్టు రట్టు చేసినట్లు మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి తెలిపారు. సోమవారం పహాడీషరీఫ్ పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. బడంగ్‌పేట పరిధిలోని సుల్తాన్‌పూర్ వద్ద బాలాపూర్ పోలీసులు తనిఖీలు చేస్తుండగా.. రెండు కార్లు, నాలుగు ద్విచక్ర వాహనాలలో నిందితులు గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. నిందితులు వేర్వేరు ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. బాలాపూర్ పోలీసులు గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి యూరఫ్‌కు చెందిన 170 గ్రాముల ఓషన్ గాంజా (ఓజీ), తొమ్మిది కిలోల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.72.84 లక్షల విలువ జేసే సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. గంజాయి విక్రయిస్తున్న బండారి సునీల్, మహ్మద్ అస్లాం, మహ్మద్ అక్రమ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిని విచారించడంతో.. మహ్మద్ ఇద్రిస్ కలీల్ అలియాస్ ఫర్హాన్, మహ్మద్ అబ్బాస్ కలిసి గంజాయిని రహస్యంగా సోషల్ మీడియా యాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిందితులు ఈ దందాను సోషల్ మీడియా ద్వారా నిర్వహిస్తున్నారు. ప్రధాన నిందితుడు దుబాయ్ పారిపోయాడన్నారు. అబ్బాస్‌ను అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# బాలిక కిడ్నాప్, లైంగిక దాడి

### నిందితుడికి యావజ్జీవ శిక్ష విధించిన పోక్సో కోర్టు

### బాధితురాలికి రూ.పది లక్షల పరిహారం

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్ 11(నమస్తే తెలంగాణ): ప్రేమ, పెండ్లి పేరుతో బాలికను కిడ్నాప్ చేసి, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడు కనకాల రాజేశ్ (26)కు జీవితఖైదు, పదివేల జరిమానా విధిస్తూ, బాధిత బాలిక కుటుంబానికి రూ. పది లక్షల పరిహారం అందజేయాలని రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి ఎం.కె.పద్మావతి తీర్పునిచ్చారు. ప్రత్యేక పీపీ సునీత కథనం ప్రకారం.. ఎల్బీనగర్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీకి చెందిన బాలిక కుటుంబం మిర్చీ బండి నడిపిస్తూ జీవిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నిందితుడు రాజేశ్ మన్సూరాబాద్‌లో ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు.. ప్రేమ పేరుతో బాలికను లోబర్చుకున్నాడు. పెండ్లి చేసుకుంటానని నమ్మించి 2018, మే 7న బాలికను విశాఖపట్నం, అన్నవరం తీసుకువెళ్లి బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. మూడు రోజుల తరువాత బాలికను హైదరాబాద్‌కు తీసుకువచ్చి పారిపోయాడు. జరిగిన ఘటనపై బాలిక తండ్రి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజేశ్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. అనంతరం కేసు దర్యాప్తు పూర్తిచేసి.. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

# ఆకలి తీర్చుకునేందుకు లైన్‌లో నిలబడితే..

### కొడుకు చికిత్స కోసం తెచ్చిన డబ్బులు కొట్టేశారు

బంజారాహిల్స్, నవంబర్ 11: ఆకలి తీర్చుకునేందుకు ఆన్నదానం వద్ద క్యూలైన్‌లో నిలబడిన ఓ వృద్ధి జేబులోంచి పిక్ పాకెటర్స్ డబ్బులు కొట్టేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లాకు చెందిన ఎర్రంశెట్టి భానుచందర్ తన కొడుకు క్యాన్సర్ చికిత్స కోసం ఈ నెల 7న బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రికి వచ్చాడు. ఆస్పత్రిలో కొడుకును చేర్పించిన భానుచందర్ అక్కడే ఉంటున్నాడు. కాగా, ఈ నెల 10న ఆకలి వేయడంతో ఆస్పత్రి బయటకు వచ్చిన భానుచందర్‌కు అక్కడ కొంత మంది అన్నదానం చేస్తున్న దృశ్యం కనిపించింది. అప్పటికే ఆకలిగా ఉండటం, సమీపంలో కూడా హోటళ్లు కనిపించక పోవడంతో అన్నదానం వద్ద క్యూలో నిలబడ్డాడు. కొద్ది సేపటి తర్వాత తన జేబులో చూసుకోగా.. కొడుకు చికిత్స కోసం అప్పు చేసి తెచ్చుకున్న రూ.25 వేలు నగదు కనిపించలేదు. దీంతో అక్కడున్న వారందరినీ డబ్బులు దొరికాయా అంటూ అడిగాడు. అక్కడున్న వారంతా తెలియదన్నారు. దీంతో ఆదివారం రాత్రి బాధితుడు భానుచందర్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తనతో పాటు క్యూలైన్‌లో నిలబడిన పిక్ పాకెటర్స్ డబ్బులు కొట్టేసి ఉంటారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కొత్త జీవితం ఇస్తానంటూ నమ్మించి..

### మహిళ‌ను మోసం చేసిన యువకుడిపై కేసు

బంజారాహిల్స్, నవంబర్ 11: 'నీ భర్త చనిపోయాడు కదా.. కొత్త జీవితం ఇచ్చి పెండ్లి చేసుకోవడంతో పాటు నీ పిల్లల్ని కూడా బాగా చూసుకుంటానని..' మాయమాటలు చెప్పాడు. రెండేండ్ల పాటు ఆమెను శారీరకంగా వాడుకున్న తర్వాత ముఖం చాటేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వెంకటగిరి ప్రాంత నివాసి మహిళ(36) భర్త మూడేండ్ల కిందట చనిపోయాడు. ఆమె పెద్ద కుమారుడు తల్లిదండ్రుల వద్ద ఉండగా.. చిన్న కుమారుడు ఆమెతో పాటే ఉంటున్నాడు. కాగా, రెండేండ్ల కిందట అదే ప్రాంతంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న ఇమ్రాన్(28) తో ఆమెకు పరిచయం ఏర్పడింది. పెండ్లి చేసుకొని.. నీకు కొత్త జీవితం ఇస్తానంటూ నమ్మబలికాడు. నీ పిల్లలను బాగా చూసుకుంటానంటూ మాయమాటలు చెప్పడంతో ఆమె ఇమ్రాన్‌కు దగ్గరయ్యింది. బాధితురాలిని శారీరకంగా వాడుకున్న ఇమ్రాన్ ఇటీవల ముఖం చాటేయడం ప్రారంభించాడు. పెండ్లి ఎప్పుడు చేసుకుంటావంటూ ఆమె రెండ్రోజుల కిందట నిలదీయడంతో నిరాకరించడంతో పాటు ఆమెపై దాడికి పాల్పడ్డాడు. బాధితురాలు సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితుడు ఇమ్రాన్‌పై బీఎన్ఎస్ 69, 74 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సిటీలో ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు బదిలీ

సిటీబ్యూరో, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ): నగరంలో పనిచేస్తున్న ఆరుగురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అఫ్జల్‌గంజ్, లాలాగూడ, ఇన్‌స్పెక్టర్లు లింగేశ్వర్‌రావు, పైళ్ల కరుణాకర్‌రెడ్డిని సీసీఎస్‌కు బదిలీ చేయగా.. మల్టీజోన్ నుంచి వచ్చిన నునావత్ రవికి అఫ్జల్‌గంజ్, కలమల రఘుబాబుకు లాలాగూడ ఎస్ హెచ్‌ఓగా, కలమ సతీష్‌రెడ్డికి సైబర్‌క్రైమ్‌లో బాధ్యతలు అప్పగించారు. సీసీఎస్‌లో పనిచేస్తున్న పల్లె పద్మను సీసీఎస్‌కు బదిలీ చేశారు.

### ప్రియుడు మాట్లాడటం లేదని..

# కశ్మీర్ యువతి ఆత్మహత్య

బంజారాహిల్స్, నవంబర్ 11: ప్రియుడు సరిగా మాట్లాడటం లేదని మనస్తాపానికి గురైన కశ్మీరి యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ఫిల్మ్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. జమ్ము- కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లా మాలపొర గ్రామానికి చెందిన ఇరామ్ నబీ దార్ (23) బ్యాంక్ ఆఫ్ అమెరికాలో శ్యాంపిల్ ఎగ్జిక్యూషన్ అనలిస్ట్‌గా పనిచేస్తున్నది. విధి నిర్వహణలో భాగంగా ఈ ఏడాది జనవరిలో హైదరాబాద్‌కు బదిలీపై వచ్చింది. అప్పటి నుంచి టోలిచౌకీలోని ఎండీ లేన్స్‌లో సమీప బంధువు అబ్దుల్ మోగ్ని ఉంటున్న అపార్టుమెంట్‌లో ఉంటున్నది. గత కొన్ని సంవత్సరాలుగా జమ్ము- కశ్మీర్‌కు చెందిన ఓ యువకుడితో ఆమె ప్రేమలో ఉంది. ప్రతిరోజు డ్యూటీ ముగిసిన తర్వాత ప్రియుడితో మాట్లాడుతున్నది. అయితే, కొన్ని రోజులుగా వీరిద్దరి మధ్య అభిప్రాయబేదాలు తలెత్తాయి. రెండు రోజుల కిందట ఫోన్ చేయగా.. ప్రియుడు సరిగా మాట్లాడకపోవడంతో తన గదిలో బెడ్‌షీట్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఆన్‌లైన్ లాగిన్ కావాల్సిన ఇరామ్ నబీ దార్ మధ్యాహ్నం దాటినా లాగిన్ కాకపోవడంతో బ్యాంక్ ఆఫ్ అమెరికాలో ఆమెతో పాటు పనిచేస్తున్న అక్షయ్ (మేనేజర్) పలుమార్లు కాల్ చేశాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో ఆమె బంధువుల లిస్టులో ఉన్న రూమ్‌మెట్ అబ్దుల్ మోగ్నికి సమాచారమిచ్చాడు. దీంతో అతడు ఇంటికి వెళ్లి చూడగా, గదిలో ఉరేసుకొని ఇరామ్ నబీ దార్ కనిపించింది. ఈ మేరకు ఫిలింనగర్ పోలీసులకు సమాచారమిచ్చి, 108 అంబులెన్స్‌ను పిలిపించారు. పరీక్షించిన 108 సిబ్బంది అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. మృతురాలి కాల్ డాటా, చాటింగ్, డైరీలను పరిశీలించిన పోలీసులు.. ఆమె ఆత్మహత్యకు కారణం.. ప్రియుడు సరిగా మాట్లాడకపోవడమేనని గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇరామ్ నబీదార్ (ఫైల్)

# వహిస్తే చర్యలు తప్పవు

### వైద్యాధికారి ప్రణీత్‌ను విధుల్లోంచి తొలగించిన డీఎంహెచ్‌ఓ

దుండిగల్, నవంబర్ 11: విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే మెడికల్ ఆఫీసర్లపై కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ జిల్లా డీఎంహెచ్‌ఓ డా.రఘునాథ్ స్వామి స్పష్టం చేశారు. సోమవారం ఆయన గాజులరామారంలోని బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖాన రికార్డులను పరిశీలించారు. డీఎంహెచ్‌ఓ వచ్చిన సమయంలో స్థానిక బస్తీ దవాఖాన వైద్యాధికారి డాక్టర్ జి.ప్రణీత్ డ్యూటీలో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. నియమిత సెలవులు లేకుండా, విధులకు గైర్హాజరు కావడంతో డాక్టర్ ప్రణీత్‌ను విధుల్లోంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ.. డాక్టర్ ప్రణీత్ గత కొంతకాలంగా సమాచారం ఇవ్వకుండానే విధులకు గైర్హాజరు అవుతున్నారన్నారు. వైఖరి మార్చుకోవాలంటూ అవకాశం ఇచ్చినా అతడిలో మార్పు రాలేదన్నారు. ఫలితంగా బస్తీ దవాఖానకు వచ్చే రోగులతో పాటు టీ-డయాగ్నోస్టిక్స్ కేంద్రానికి వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా పరిధిలో పనిచేసే వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గాజులరామారం బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలిస్తున్న మేడ్చల్ జిల్లా డీఎంహెచ్‌ఓ రఘునాథ్ స్వామి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-332542

★KS పెస్ట్ కంట్రోల్ టెర్మిట్: 10 సం॥ల గ్యారంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598.
NT-335089

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335088

SPOKEN ENGLISH

★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896.
NT-334836

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-339312

PLOT FOR SALE

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/- మాత్రమే. Ph: 7207166289.
NT-339304

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729.
NT-339388

★శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీనగర్ టౌన్, AIIMSకు అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥క॥, ఆల్ డె॥, స్పాట్ రిజి॥, బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9912357546.
NT-336726

FLAT FOR SALE

★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L. Narketpally Plot 100 yds. 6L. Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247.
NT-332541

HOUSE FOR SALE



★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688.
NT-334545

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511.
NT-339356

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558.
NT-334541

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ: 50 వేల వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-339387

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి.
NT-0190

★స్త్రీ/ పు॥లు సెక్యూరిటీ గార్డ్స్ ASO, Qly: 10th- డిగ్రీ, 8 గం॥లు, జీతం: 18 to 30 వేలు, Ex సర్వీస్‌మెన్ 8గం॥లు, జీతం: DGR పేమెంట్, హాస్ కీపింగ్ 12 వేలు-15 వేలు. All ఏరియాస్. ఫోన్: 9030121804.
NT-336739

CHANGE OF NAME

★I, BUDDOLLA VIJAYA LAKSHMI, D/o. Kummari Pentaiah, H.No. 6-81, Jeedimetla, Medchal-Malkajgiri District have Changed My Name to KUMMARI BHAGYALAKSHMI.
NT-98988

★I, MAKDA MAJID EBRAHIM, S/o. Memon Ibrahim, R/o. 22-3-170, Darab Jung Lane, Yakutpura, Hyderabad, TG-023. Change My Name as "MEMON ABDUL MAJEED".
NT-335864

★I, SHABBIR, S/o. Memon Abdul Majeed, R/o. 22-3-170, Darab Jung Lane, Yakutpura, Hyderabad, TG-023. Change My Name as "MOHAMMED SHABBIR".
NT-PB

★I, MOHANARANGAN NELAKANDAN OBUL, F/o. Bhaskaran Obul Mohanarangan has Changed My Name as MOHANARANGAN OBUL NEELAKANTA.
NT-30576

★I, REVATHY MOHANARANGAN, M/o. Bhaskaran Obul Mohanarangan has Changed My Name as REVATHI KULASEKARAM.
NT-30575

★I, BHASKARAN MOHANARANGAN OBUL, R/o. Flat No. 504, Diamond Block Harmony Heights, Namalagundu, Hyderabad-500 061 has Changed My Name as BHASKARAN OBUL MOHANARANGAN.
NT-30572

CHANGE OF NAME

★I, KINJAL BHASKARAN OBUL, R/o. Flat No. 504, Diamond Block Harmony Heights, Namalagundu, Hyderabad-500 061 has Changed My Name as KINJAL BHASKARAN.
NT-30561

★I, MS ROHIT NATH, M ROHIT NATH (Both are My Old Names), S/o. M SRINATH (Old Name), R/o. H.No. 1-21-260/1, Plot No. 77, Ram chandraiah Colony, West Venkatapuram, Secunderabad-500 015. Declare that I have Changed My Name and My Father Name as MANDALA ROHIT NATH (New Name), S/o. MANDALA SRINATH (New Name).
NT-336747

★I, MAHENDRA DAMODAR BHATT, F/o. Kinjal Bhaskaran has Changed My Name as MAHENDRA DAMODAR LAKHLANI.
NT-30565

★I, ARUNA MAHENDRA BHATT, M/o. Kinjal Bhaskaran has Changed My Name as ARUNA MAHEND